నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
మంగళవారం ఆగస్టు 20 2024 www.navatelangana.com

వైద్యురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధనలు

నవతెలంగాణ, మిర్యాలగూడ రూరల్:



కోల్‌కతాలో అత్యాచారం, హత్యకు గుర్జైన వైద్యురాలి ఆత్మకు శాంతి చేకూరాలని తెలంగాణ పాస్టర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో మిర్యాలగూడ డివిజన్ పాస్టర్లు పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యురాలిని హత్య చేసిన నిందితుడిని శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ధీరావత్ హన్యానాయక్, జనార్ధన్, ప్రముఖ వైద్యులు రాజు, వజ్రగిరి అయియ్య, లింగయ్యయాదవ్, నాయకులు దేవదానం, యాకోబు, దాను, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులకు బహుమతులు

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



ఈనెల 18వ తేదీన భువనగిరిలోని 24 గార్డెన్ లో టైగర్ కుంఫు అకాడమీ వారి ఆధ్వర్యంలో 4వ జాతీయస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో నల్లగొండ జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాల విద్యార్థులు పాల్గొని బహుమతులను గెలుచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శాంతా మేరీ విద్యార్థులను అభినందించారు.షావలిన్ షో స్పోర్ట్స్ కరాటే ఇండియా ఫౌండర్ అండ్ డైరెక్టర్ బ్లాక్ బెల్ట్ సెవెంత్ డాన్ ఇండియా చీఫ్ ఇన్‌స్ట్రక్టర్, ఇండియా సీనియర్ ఎగ్జామినర్ నాంపల్లి కనకారావు మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ విద్యను అభ్యసించి తమని తాము రక్షించుకునే విధంగా విద్యార్థులు తయారు కావాలని కోరారు. అలాగే జాతీయస్థాయిలో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.

జాప్యం లేకుండా ఫిర్యాదులను పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రజావాణి ఫిర్యాదులను జాప్యం లేకుండా పరిష్కరించాలని ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అధికారులకు సూచించారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి ఫిర్యాదుల పై ఆయన సమీక్షిస్తూ ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని, ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చే ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. సోమవారం 22 మంది ఫిర్యాదారులు వారి ఫిర్యాదులను సమర్పించారు. వీటిలో ఎక్కువగా వ్యక్తిగత అంశాలు, భూములు, ఉద్యోగ, ఉపాధికి సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి. జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

సాగర్ కాలువలో బాలిక గల్లంతు

నవతెలంగాణ-వేములపల్లి



సాగర్ ఎడమ కాలువలో కాలు జారీ బాలిక గల్లంతైన సంఘటన మండల కేంద్రం సమీపంలోని సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే సూర్యాపేట జిల్లా కుసుమవారిగూడెం గ్రామానికి చెందిన పోతురాజు జయశ్రీ (14) కుటుంబ సభ్యులతో కలిసి ఎన్ఎస్పి కాలువలో బట్టలు ఉతుకుతుండగా కాలుజారి గల్లంతైంది. మాడుగులపల్లి మండలం ఇసుకబాయి గూడెం గ్రామంలో పెళ్లికార్యానికి వచ్చి కాలువలు బట్టలు ఉతకడానికి వెళ్లడంతో విషాదం నెలకొంది. కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గల్లంతైన జయశ్రీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ విషయమై కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

పల్లె ప్రకృతి వనంలో 65 చెట్లు నరికివేత

- పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన పంచాయతీ కార్యదర్శి

నవతెలంగాణ- చింతపల్లి



అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతిదేశంలో గర్వించదగ్గ ప్రాజెక్టు అని పలువురు కొనియాడినప్పటికీ అలాంటి పల్లె ప్రకృతి వనాన్ని కొంతమంది దుండగులు నరికి వేయడం చాలా బాధాకరమని గ్రామస్తులువాపోతున్నారు. మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మల్లారెడ్డిపల్లి గ్రామపంచాయతీకి చెందిన పల్లె ప్రకృతి వనం 10 లక్షల తో ఏర్పాటు చేశారు. పదేండ్ల క్రితం నాటిన మొక్కలు నేడు చెట్లుగా పెరిగాయి. సోమవారం పల్లె ప్రకృతి వనంలో కొంతమంది వ్యక్తులు దాదాపు 65 పెద్ద పెద్ద చెట్లను నరికి వేశారని గ్రామస్తులు తెలిపారు. వెంటనే గ్రామపంచాయతీ కార్యదర్శి ఓర్సు సత్యనారాయణ సమాచారం తెలుసుకొని గ్రామ పంచాయతీలోని పల్లె ప్రకృతి వనంలో పరిశీలించారు. వాస్తవాన్ని తెలుసుకున్న గ్రామపంచాయతీ కార్యదర్శి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

నూతన అధికారులకు సన్మానం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ప్రభుత్వ బదిలీలలో భాగంగా జిల్లాకు బదిలీపై వచ్చిన గెజిటెడ్ అధికారులకు గెజిటెడ్ అధికార సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ లో అదన కలెక్టర్ శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. సన్మానం పొందిన వాళ్ల లో డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డిప్యూటీ లేబర్ కమిషనర్ శ్యాంసుందర్, డిఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సాయిబాబా, మత్స్యశాఖ అధికారి చరిత, ఐసిడిఎస్ పిడి సక్కుబాయి, ఆర్ అండ్ బి ఈఈ సత్యనారాయణ, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గజిటెడ్ అధికారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యం. శ్రీనివాసులు, ప్రచార కార్యదర్శి మహమ్మద్ అలీ, ఆర్గనైజింగ్ కార్యదర్శి జాకీర్ అలీ, కార్యవర్గ సభ్యులు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

డీపీఆర్‌ను ఆమోదించాలని సంతకాల సేకరణ

నవతెలంగాణ - చండూరు

జిల్లాలో నిత్యం కరువు కాటకాలకు గురవుతూ ఫ్లోరైడ్ ప్రాంతాలైన మునుగోడు దేవరకొండ నియోజకవర్గాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్ ను వెంటనే ఆమోదించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని నెర్మట గ్రామంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల సహాయకార్యదర్శి జెర్రిపోతుల ధనంజయగౌడ్ మాట్లాడుతూ 2016లో జీవో ఎంఎస్ నెంబర్ 107 ద్వారా అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం డిండి ఎత్తిపోతల పథకానికి రోజుకు అర టీఎంసీ చొప్పున 60 రోజులలో, 30 టీఎంసీల నీరు జిల్లాలోని సింగరాజుపల్లి గొట్టిముక్కుల చింతపల్లి లక్ష్మణాపురం శివన్న గూడెం రిజర్వాయర్లు నింపి సాగునీరు అందించడం ద్వారా ఈ మునుగోడు దేవరకొండ ప్రాంతాలను వ్యవసాయ రంగానికి నీరు అందించి అభివృద్ధి చేయాలని అప్పటి ప్రభుత్వం నిర్మాణ పనులు చేపట్టిందన్నారు. కీలకమైన డీపీఆర్ ను ఆమోదించకపోవడం,సుమారు 27 కిలోమీటర్ల కాలువని తవ్వే పనులకు సంబంధించిన పర్యావరణ అనుమతుల కోసం లేఖలు రాయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం డీపీఆర్‌ను ఆమోదింపజేసి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. డీపీఆర్‌ను ఆమోదించి ప్రాజెక్టు పూర్తయ్యే వరకు సీపీఐ(ఎం) దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుర్కల శేఖర్, బుర్కల నవీన్, శంకర్, నగేష్, జంగయ్య,మారయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నల్గొండ కలెక్టరేట్



నల్గొండ కలెక్టరేట్

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రత్యేక రక్షాబంధన్ అని రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం రక్షాబంధన్ సందర్భంగా ఆయన సోదరీమణులు కొలను సరోజిని,చల్లూరి ప్రభావతి, కందాల హేమలత, లక్ష్మమ్మ రాఖీ కట్టి మంత్రిని ఆశీర్వదించారు.అన్నాచెల్లెల్ల అనుబంధానికి రక్షాబంధన్ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు.రాష్ట్ర ప్రజలకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.

కుటుంబ సభ్యుల మధ్య మాజీ ఎమ్మెల్యే రాఖీ వేడుకలు

నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, ఆయన సోదరులు కంచర్ల కృష్ణారెడ్డి సోమవారం రాఖీ పండుగ సందర్భంగా వారి సోదరీమణులతో రాఖీ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా సోదరీమణులు కంచర్ల భూపాల్ రెడ్డికి, కృష్ణారెడ్డికి రాఖీ కట్టారు.



నకిరేకల్

నకిరేకల్: అన్నా చెల్లెలు, అక్క తమ్ముల ఆత్మీయ అనుబంధానికి రక్షాబంధన్ ప్రత్యేకగా నిలుస్తుందని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. సోమవారం రక్షాబంధన్ సందర్భంగా పట్టణంలోని ఎమ్మెల్యే వీరేశం నివాసంలో వివిధ మండలాలకు చెందిన మహిళలు ఆయనకు రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.సమాజంలో ప్రతి ఒక్కరూ మహిళలను తమ సోదరీమణులుగా భావించి, అండగా ఉన్నప్పుడే అందరికి నిజమైన సార్థకత లభిస్తుందన్నారు.

వెలకట్టలేని బంధాలను, వదులుకోలేని అనుబంధాలను గుర్తుచేసే మధుర బంధమే రాఖీ పండుగని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పేర్కొన్నారు. సోమవారం రక్షాబంధన్ ను పురస్కరించుకొని పలువురు మహిళలు ఆయనకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.



చిట్యాల

చిట్యాల : అన్నకు, చెల్లెలు , అక్కకు తమ్ముడు ఎల్లప్పుడూ రక్షణగా ఉంటామని హామీ ఇస్తూ జరిపే పండుగ రక్షా బంధన్ అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు.చిట్యాలలో సోమవారం నాడు ఘనంగా జరిపిన రాఖీ పౌర్ణమి సందర్భంగా నగేష్ సోదరీ మణులు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సోదరుడు స్వామి, సోదరీమణులు రేణుక, కవిత, గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ రూరల్: మండలంలోని అవంతీపురం గిరిజన గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు రాఖీ పండుగ సందర్భంగా సోమవారం రాఖీ కట్టడానికి వినూత్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అజయ్‌కుమార్ మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్లలపై జరుగుతున్నఅఘాయిత్యాలు బాధాకరమని అన్నారు. ప్రతి ఒక్కరు మహిళలకు రక్షణగా నిలవాలని, కోల్‌కతాలో వైద్యురాలపై జరిగి హత్య విషయం సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని, ఇటువంటి పరిస్థితుల్లో తమ విద్యార్థులు సందేశాత్మక కార్యక్రమం చేపట్టడం శుభపరినామమన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



మిర్యాలగూడరూరల్

అనురాగానికి,ఆప్యాయతకు ప్రతీక రక్షాబంధన్ అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. దేశవ్యాప్తంగా జరుపుకునే రక్షా బంధన్ పండుగ సహోదరత్వానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. జీవితాంతం కష్టసుఖాలలో తమకు అండగా ఉండాలని ఆడబిడ్డలు తమ అన్నాదమ్ముల్లకు అనురాగంతో చేతికి రక్షా బంధనాన్ని కట్టడం గొప్ప సందర్భం అని తెలిపారు. రక్షాబంధన్ సాంప్రదాయం భారతీయ జీవన ఔన్నత్యానికి నిదర్శనమని, ప్రజల్లో సహోదరత్వాన్ని మరింతగా పెంపొందిస్తుందని ఆయన ఆకాంక్షించారు. ప్రేమనుబంధాలకు ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి పండుగను దేశ ప్రజలు గొప్పగా జరుపుకుంటారని అన్నారు. కార్యక్రమంలో మంగమ్మ, నాగమణి, వర్షిణి, స్వప్న, మాధవి ఉన్నారు

నార్కట్ పల్లి : మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల లో ఆనందోత్సాహాల మధ్య రక్షాబంధన్ ఉత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. . ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో ప్రిన్సిపాల్ కె అరుణ ప్రియ, అనిత కుమారి, ప్రగతిలు అధ్యాపకులకు రాఖీలు కట్టి ఆత్మీయ సోదర భావాన్ని చాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అరుణ ప్రియ మాట్లాడుతూ పని ప్రదేశాల్లో మరీ ముఖ్యంగా జీవితకాలం ఒకే చోట కొనసాగాల్సిన విశ్వవిద్యాలయాల్లో సహ ఉద్యోగుల మధ్య సోదర భావం, ప్రేమానురాగాలు, బాధ్యతలు, ఆత్మీయతలు పని ఒత్తిడిని , స్పర్ధలను అధిగమించేందుకు అవసరమన్నారు. వృత్తి , కుటుంబ బాధ్యతల్లో తల మునకలయ్యే మహిళలకు పని ప్రదేశాలు సహకారంగా ప్రోత్సాహకరంగా ఉండేందుకు రాఖీ ఇలాంటి సాంప్రదాయక ఉత్సవాలు ఉపకరిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, లక్ష్మల్ల మధు, శ్యాంసుందర్, రామకృష్ణ, షరీఫ్ శ్రీకాంత్, ఆనంద్ అరవింద్, సైదులు, లచ్చు నాయక్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి



చండూరు

చండూరు : రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని మహిళలు రాఖీల కొనుగోలులో సోమవారం బిజీ బిజీగా షాపింగ్ చేస్తూ ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని గ్రామాలలో, చండూరులో సమీప గ్రామాల మహిళలు అధికంగా తరలి వచ్చి వారి వారి ఆర్థిక స్థోమతను బట్టి రాఖీలను ఖరీదు చేశారు. ఉచిత బస్సు ప్రయాణం కావడంతో మహిళలు పెద్ద సంఖ్యలో సమీప గ్రామాల నుండి వ్యాపార కేంద్రాలకు చేరుకున్నారు. రాఖీలతోపాటు అవసరమైన తినుబండారాలను స్వీట్స్ ను ఖరీదు చేశారు. మరికొందరు తోబుట్టువుల కోసం డ్రెస్సులు, చీరలు ఖరీదు చేయడంలో దుకాణాల ముందు సందడిగా కనిపించారు.

కొండమల్లేపల్లి : మండలంలోని ప్రతిఇంట్లోనూ రాఖీ పండుగను ఘనంగా నిర్వహించారు. అక్కా చెల్లెళ్లు అన్నాదమ్ములకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాప్రతినిధులు, నాయకులకు ఆడపడుచులు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక చౌరస్తాలోని నాలుగుకూడలిలోని రోడ్లన్నీ ప్రజలతో కిక్కిరిసిపోయి పెద్దపండుగ వాతావరణం నెలకొంది.



కొండమల్లేపల్లి



నకిరేకల్ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ -నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. సోమవారం రాత్రి నకిరేకల్ పట్టణంలో తొమ్మిదవ పాత జాతీయ రహదారి అభివృద్ధిలో భాగంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ మీడియన్ లైటింగ్ ను ప్రారంభించారు. అనంతరం స్థానిక సాయిబాబా దేవాలయం వద్ద స్విచ్ ఆన్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, ఇన్‌చార్జి మున్సిపల్ చైర్‌పర్సన్ మురారి శెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, పిఎసిఎస్ చైర్మెన్ నాగులంచ వెంకటేశ్వరరావు, కమిషనర్ బాలయ్య, ఏఈ గౌతమ్ రాజ్, వివిధ వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ప్రతి ఇంటి ఆడబిడ్డనూ గౌరవిద్దాం

నవతెలంగాణ-మిర్యాలగూడ



మన ఇంటి ఆడబిడ్డ తో పాటు ప్రతి ఇంటి ఆడబిడ్డను గౌరవిద్దామని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్ కోరారు.ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ టి గర్ల్స్ హాస్టల్ విద్యార్థినిలతో కలిసి రాఖీ పౌర్ణమి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూసోదర, సోదరీమణుల మధ్య బంధం బలోపేతం చేసే రాఖీ పౌర్ణమి ప్రతికగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఇది ఆనవాయితీగా జరుగుతున్న పండుగగా భావిస్తామని అన్నారు. అదేవిధంగా కాలం మారుతుందని, విజ్ఞానం పెరుగుతుందని, కానీ స్త్రీల మీద వివక్షత ఏమాత్రం తగ్గట్లేదన్నారు. దేశవ్యాప్తంగా ఎటు చూసినా నిత్యం పుట్టిన పసిపాప నుండి పండు ముసలమ్మ పైన కూడా లైంగిక వేధింపులు , లైంగికదాడులు, యాసిడ్ దాడులు జరుగుతున్నాయన్నారు. వీటన్నిటికీ నిర్మూలన కోసం విద్యార్థి లోకమంతా కలిసికట్టుగా అడుగులు వేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలపై జరిగే దాడులు అరికట్టడంలో పూర్తిగా విఫలమైతున్నాయన్నారు. చిత్తశుద్ధితో ప్రత్యేకమైన చట్టాలను రూపొందించి నిందితులను కఠినంగా శిక్షించే చట్టాలు తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదా నాయక్ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు శీను నాయక్ టౌన్ కార్యదర్శి న్యూమాన్ నాయకులు అనిల్, రమేష్, వినోద్, సిపాయి, వినోద్, మునీర్, సంధ్య, కళ్యాణి, కవిత, కావ్య స్పంద,న అఖిల, నిఖిత తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-మర్రిగూడ



మండలంలోని సరంపేట గ్రామానికి చెందిన మెండ మల్లేష్ ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్ లో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందాడు.మాజీ మంత్రి హరీష్ రావు చొరవతో మంజూరైన సీఎంసహాయనిధి చెక్కు రూ.13,500 సోమవారం బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ మెండ మల్లేష్‌కు అందజేశారు..ఈ కార్యక్రమంలో రావుల రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

ఆహ్లాదకరంగా పెద్దవూర జెడ్పీహెచ్ఎస్

- తల్లిదండ్రులు, గ్రామస్థుల ఆనందం
- స్వచ్ఛదనం -పచ్చదనం పట్ల మరింత అవగాహన

నవతెలంగాణ-పెద్దవూర



ఈ పాఠశాలలో ఎటువైపు చూసినా పచ్చని హరివిల్లు స్వాగతం పలుకుతోంది. అంతేకాదు ఇక్కడ అడుగుపెట్టిన వెంటనే ప్రకృతి సోయగం అలరిస్తోంది. ఇంతటి పచ్చని హరివిల్లు సోయగం ఉన్న స్కూల్ ఉండేది ఎక్కడో కాదు పెద్దవూర మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల. నిండు పచ్చదనంతో పాఠశాల ఆవరణ విద్యార్థులను ఇట్టే ఆకర్షిస్తోంది. పాఠశాలలో మొక్కల పెంపకం పై విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు, ఉపాధ్యాయులు విద్యార్థుల చేత మొక్కలు నాటించే కార్యక్రమాలు ఎన్నో నిర్వహిస్తున్నారు. ఆ మొక్కలు ఏపుగా పెరిగి పెద్ద చెట్లు గా మారి నీడ నిస్తున్నాయి. పాఠశాలలో ఎటు చూసినా ప్రకృతి పులకరిస్తోంది. ఈ పాఠశాల ప్రవేశ ద్వారం నుంచి చిన్న చిన్న మొక్కలు స్వాగతం %-% సుస్వాగతం అంటూ పలరిస్తాయి. ఈ స్కూల్ లో విద్యార్థకు ఉపాధ్యాయులు క్రమశిక్షణతో కూడిన విద్యతో పాటు, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తున్నారు.పాఠశాలలో మొక్కల సంరక్షణకై అనునిత్యం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇక్కడ కృషి చేయడం విశేషం. ఈ పాఠశాల లో 550 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు.ఇంతటి నిండు పచ్చదనంతో ఆహ్లాదకర వాతావరణం నెలకొని ఉన్న పాఠశాలలో నేటి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని కూడా గ్రామస్తుల సహకారంతో నిర్వహించారు. ఇప్పటికే పాఠశాల లో 200 లు పైగా చెట్లు ఉండగా అందులో 100 చెట్లు నీడనిచ్చే వృక్షాలతో పాఠశాల ప్రాంగణం చల్లని నీడతో అహలాదంగా వుంది.జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మెన్ ర్నాటి లింగారెడ్డి గత కొద్ది రోజుల క్రితం పాల్గొని విద్యార్థుల కృషిని అభినందించారు. కాలుష్య నివారణకు మొక్కల పెంపకం ఎంతో దోహదం చేస్తున్నారు.పాఠశాల భవిష్యత్తు కోసం విద్యార్థులు విధిగా విరివిరిగా మొక్కలు నాటారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ- నార్కట్ పల్లి



ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఇన్చార్జి ఎంపీడీవో బి.సుధాకర్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ ఎల్ వెంకటేశ్వరావు తో కలిసి మాట్లాడారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసే మండలాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎడవల్లి గిరి ప్రసాద్, మండల విద్యాధికారి కూకుట్ల నరసింహ, పంచాయతీ కార్యదర్శులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సూర్యాపేట
మంగళవారం | ఆగస్టు 20, 2024 | www.navatelangana.com

'రేపు భారత్ బంద్‌కు సహకరించండి'

నవతెలంగాణ-తిరుమలగిరి

ఎస్సీ ఉప వర్గీకరణకు చేసుకునే వెసులుబాటుకు రాష్ట్రాలకు కలిపిస్తూ ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఏడుగురి ధర్మాసనము ఇచ్చిన తీర్పును నిరసిస్తూ కోర్టు నిర్ణయాల్లో రాజకీయ సౌఖ్యమును వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ఉన్న దళిత సంఘాల భారత్ బంద్ పిలుపు మేరకు ఈ నెల 21న జరిగే బందును వ్యాపార వాణిజ్య రంగాలలో విద్యాసంస్థలు ప్రవేట్ మరియు ఆర్టీసీ యజమాన్యం సహకరించాలని తిరుమలగిరి మున్సిపాలిటీ మాల మహానాడు అధ్యక్షులు గంట లక్ష్మణ్ విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజ్యాంగ సవరణ జరగకుండా వర్గీకరణ ఎలా సాధ్యమని ప్రశ్నించారు. దళితులని రాజ్యాధికారము నుండి దూరం చేసే కుట్రలను తిప్పి కొట్టాలని అంబేద్కర్ వాదులను కోరారు. రాష్ట్రవ్యాప్తంగా అన్నిచోట్లలో బందును శాంతియుతంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు గంట సందీప్, కార్యవర్గ సభ్యులు గంట సంపత్,మాల నాయకులు కాటమల్ల మాణిక్యరావు, మద్దెల ప్రభుదాస్, గంట యాకూబ్, సాల్మన్, నాగార్జున్, రవి, బాబు తదితరులు పాల్గొన్నారు.


వినూత్నంగా వృక్షా బంధన్

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండలంలోని అనంతారం గ్రామంలో సిజీఆర్ ఆదేశానుసారం గ్రామ యువకులు వినూత్న రీతిలో "వృక్షా బంధన్" నిర్వహించారు. నేను వృక్షానికి రక్ష - వృక్షం మాకు రక్ష అంటూ నినాదాలు చేసుకుంటూ వృక్షానికి రాఖీ కట్టారు. పర్యావరణ రక్షణ పట్ల అవగాహన పెంచేందుకు చెట్టుకు రాఖీ కట్టి ప్రకృతికి మనకు సంబంధం మొక్కల గురించి అవగాహన కల్పించి, చెట్ల యొక్క ప్రాముఖ్యత గ్రామ ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త మామిడి పరంధాములు, సిజీఆర్ జిల్లా భాద్యులు మామిడి శంకర్, సైదులు, నాగార్జున, గోవర్ధన్, శ్రీకాంత్, మహేష్, శ్రీను, నాగయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ హెచ్చరికలు బేఖాతర్



- 126 సర్వే నెంబర్‌లో ఇంటి నిర్మాణ మరమ్మతులు
- రెవెన్యూ, పోలీసు అధికారులకు ఫిర్యాదు
- స్పందించని అధికారులు
- ఇప్పటికే వివాదాస్పదంగా మారిన స్థలం
- ప్రభుత్వ స్థలాన్నికి కంచె ఏర్పాటు చేయాలంటున్న స్థానికులు



గతంలో అక్రమ నిర్మాణాలను పరిశీలించిన ఎమ్మార్వో (ఫైల్)

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని కుడకుడాలో గల 126వ సర్వే నెంబర్‌లో తహశీల్దార్ హెచ్చరికలను బేఖాతర్ చేస్తూ విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలలో మరమ్మతులు కొనసాగుతున్నాయి. జిల్లా కేంద్ర పరిధిలోని కుడ కుడాకు వెళ్లే ప్రధాన రహదారి పక్కనే కోమటి కుంట నుండి నూతనంగా ఏర్పడిన కలెక్టరేట్‌కు వెళ్లే ప్రధాన రహదారికి ఆనుకోని ఉన్న పల్లె ప్రకృతి వనం ఎదురుగా ఉన్న 126 సర్వే నెంబర్‌కు చెందిన గుట్ట ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు చేపట్టుతున్నారని గత నెల 12న నవ తెలంగాణ దిన పత్రికలో వార్త కథనం వచ్చిన విషయం తెల్సిందే. కాగా వార్త పట్ల చివ్వెంల మండల తహసీల్దార్ కృష్ణయ్య స్పందించి 126వ సర్వే నెంబర్‌లో వెలుస్తున్న వరుస నిర్మాణాలపై విచారణ నిర్వహించారు. వెంటనే అక్రమ కట్టడాలు తొలగించాలని ఆక్రమిత దారులను హెచ్చరించిన విషయం తెల్సిందే. కాగా ఇక్కడి అక్రమ నిర్మాణదారులు ప్రభుత్వ భూమితో పాటు ప్రక్కనే అనుకోని ఉన్న 127వ సర్వే నెంబర్ భూమిలో కూడా కొన్ని గజాల స్థలాన్ని ఆక్రమించి ఇంటి నిర్మాణం చేపట్టడంపై కూడా తహశీల్దార్ ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెల్సిందే. ఈ క్రమంలో దాదాపుగా 70 మంది అక్రమంగా ఇండ్లను నిర్మించుకోవడాన్ని చూసిన తహశీల్దార్ తక్షణమే నిర్మాణం చేపడుతున్న ఇళ్లను కూల్చివేయాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం వారికి నోటీసులు జారీ చేశారు. 126వ సర్వే నెంబర్ ప్రభుత్వానికి సంబంధించిన స్థలంలో ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కాగా దాదాపుగా నెల రోజుల తర్వాత తహశీల్దార్ హెచ్చరికలను లెక్క చేయకుండా ఆక్రమణ దారులు నిర్మించిన ఆక్రమిత కట్టడాలలో తిరిగి వాటికి మరమ్మతులు చేస్తూ యథేచ్ఛగా పనులు ముమ్మరంగా చేయిస్తున్నారు. తహశీల్దార్ హెచ్చరికతో గతంలో మధ్యలోనే నిలిపివేసిన నిర్మాణ పనులకు మరమ్మతులు చేయిస్తున్నారు. ఈ నిర్మాణాలు పట్టపగలే కొనసాగుతున్నా.. అధికారులు అడ్డు చెప్పక పోవడం గమనార్హం. ఈ తతంగాన్ని చూసిన స్థానికులు రెవెన్యూ, పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులో స్పందన కరువైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే వివాదాస్పదంగా మారిన స్థలంలో యథేచ్ఛగా నిర్మాణాలు సాగడం అనుమానాలకు తావిస్తోంది. ప్రభుత్వ స్థలానికి కంచె ఏర్పాటు చేయాలని స్థానికులు చెబుతున్నా అధికారుల్లో మాత్రం చలనం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమంగా ఇండ్లు నిర్మించుకొని మరమ్మతులు చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని అక్రమ కట్టడాలను కూల్చివేయాలని స్థానికులు కోరుతున్నారు.



సోదర భావానికి ప్రతీక రక్షాబంధన్

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

తమ సోదరీమణులకు ఏ ఆపద రాకుండా ఎల్లవేళలా అండగా నిలబడతామని సోదరులు భరోసా ఇవ్వడమే రాఖీ పండుగ విశిష్టత అని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు.సోమవారం జిల్లాలోని సంక్షేమ అధికారి కార్యాలయం పరిధిలో పనిచేస్తున్న బాలసదనం చిన్నారులు కలక్టరెట్ లోని కలక్టర్ చాంబర్ నందు కలెక్టర్ కు రాఖీ కట్టారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాఖి పండుగను పురస్కరించుకొని,అన్నా చెల్లెల్లు,అక్కా తమ్ముల ఆత్మీయ అనుబంధానికి రక్ష బంధన్ ప్రతీక గా నిలుస్తుందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ మహిళలను తమ సోదరీమణులుగా భావించి, అండగా ఉన్నప్పుడే అందరికి నిజమైన సార్థకత లభిస్తుందన్నారు. సోదర, సోదరీమణులు ఒకరికొకరు అండగా, అప్యాయతలు నిండుగా చేసుకునే పండుగ రాఖీ పౌర్ణమి అన్నారు. తన సోదరుడు గొప్పగా ఉండాలని, తనకు కొండంత అండగా నిలవాలని ఆకాంక్షిస్తూ సోదరి కట్టే రక్ష ఈ రాఖీ పౌర్ణమి కలెక్టర్ తెలిపారు.అనంతరం పిల్లలను ఆశీర్వదించి మిఠాయిలు అందించారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ నరసింహరావు, చేతన్య నాయుడు,పిల్లలు పూజ,అంజలి,ఆధిలక్ష్మి, వర్షిత,నవనీత,సౌమ్య ఆశించిన,మధనశ్రీ,రేఖ, డీసీపీయూ రవి కుమార్,చిల్డ్రన్ హోమ్ సుపేరేండెంట్ మంగతాయి,చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మీరా హబ్ కోఆర్డినేటర్ చైతన్య,సాగర్, కవిత,సఫియా, విద్యార్థినులు పాల్గొన్నారు.



సూర్యాపేట



సూర్యాపేట

సూర్యాపేట:

సోదర సోదరీమణుల ప్రేమకు ప్రతీక రక్ష బంధన్ అని మాజీమంత్రి ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా సోమవారం హైదరాబాద్ లో జగదీష్ రెడ్డి నివాసంలో ఆమె సోదరి కట్టా రేణుక రాఖీ కట్టిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రక్ష బంధన్ అనేది భారతదేశంలో ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో పూర్తిపాడ్యమి రోజున జరుపుకునే పర్వదినం అని పేర్కొన్నారు. ఈ పండుగ సోదర సోదరీమణుల మధ్య ఉన్న పవిత్రమైన బంధాన్ని సూచిస్తుందని తెలిపారు. రాఖీ పండుగ అని కూడా పిలువబడే ఈ రోజున, చెల్లెళ్లు తమ తమ్ముళ్లకు లేదా అన్నలకు రాఖీ కట్టడం ద్వారా వారి రక్షణ కోసం ప్రార్థిస్తారని స్పష్టం చేశారు. తమ్ముళ్లు, అన్నలు తమ చెల్లెళ్లకు రక్షణ కల్పించడానికి ప్రతిజ్ఞ చేస్తారని చెప్పారు. సోదరుడు, సోదరి మధ్య అనుబంధం, ప్రేమ ,నమ్మకాన్ని బలపరుస్తుందన్నారు. ప్రస్తుతం ఈ పండుగ సమాజంలో ఉన్న బంధాలను గౌరవించడం మాత్రమే కాకుండా, సాంప్రదాయాల పునరుత్థానానికి సూచికగా నిలుస్తుందని కొనియాడారు.

అలాగే.. రాఖీ పౌర్ణమి సందర్భంగా సోమవారం స్థానిక మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ నివాసంలో సోదరి భాగ్యమ్మ ఆయనకు రాఖీ కట్టి ఆశీర్వదించారు. ఆప్యాయత, నమ్మకానికి, అన్నా చెల్లెలు, అక్క తమ్ముడు మధ్య విడదీయరానీ బంధానికి ప్రతీక రక్షాబంధన్ అని బడుగుల పేర్కొన్నారు. ఈ పండుగ సమాజంలో సామరస్యాన్ని పెంపొందించాలని కోరుకుంటూ అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల నడుమ అనురాగ బంధానికి ప్రతీకగా నిలిచే పండుగ రాఖీ పౌర్ణమి అని ఆయన కొనియాడారు.

చిలుకూరు:

రాఖి వేడుకలను మండల వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సంవత్సరానికి ఒకసారి వచ్చే రాఖీ పండుగతో అన్నా చెల్లెల అక్క తమ్ముడు మమతాను రాగాలను ప్రేమాభిమానాలతో పంచుకుంటారన్నారు. రాఖీ పండగ వలన అక్క తమ్ముడు అన్న చెల్లెలు అనే సోదరి భావన మరింత బలపడుతుందన్నారు.

మోతె:

రాఖీ పౌర్ణమి సోదరీ సోదరుల అనుబంధమే రాఖీ పండుగ మండలంలోని సోదరిమణులు తమ తమ సోదరులకు రాఖీలు కట్టి అనుబంధాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమంలో అక్కా చెల్లెలు అన్నదమ్ములు పాల్గొన్నారు.



మద్దిరాల..

మద్దిరాల:

అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల ప్రేమానురాగాలకు సూచకంగా రాఖీ పండుగను జరుపుకుంటారు. అన్నకు గాని తమ్ముడికి గాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టీని కట్టడం ఈ పండుగ ప్రాధాన్య విశేషం. రాఖీ అనగా రక్షణ బంధం. రాఖీని మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ పండగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోదరి మణులు తమ అన్నా తమ్ముళ్లకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలపగా అన్నా తమ్ములు తమకు తోసిన బహుమతులను తమ సోదరీమణులకు అందించి తమ మధ్య వున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.



జ్ఞాపకాలకు ప్రతిబింబం ఫొటోగ్రఫీ

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్
- ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రతిఒక్కరూ తమ పాత జ్ఞాపకాలను నెమరేసుకునేందుకు ప్రతిబింభం ఫొటోగ్రఫీ అని తెలంగాణ రాష్ట్ర ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. 185వ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం స్థానిక లక్ష్మీ దుర్గ ఫొటో స్టూడియో ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఫొటోగ్రఫీ మిత్రులందరితో కలిసి మానసిక వికలాంగులతో ఫొటోగ్రఫీ వేడుకలు నిర్వహించుకోవడం చాలా హర్షనీయం అన్నారు. ఫొటోగ్రఫీ మిత్రులు కలిసి ఐక్యంగా యూనియన్ సమస్యలను పరిష్కరించుకొని పలు రకాల సేవా కార్యక్రమాలు స్వచ్ఛందంగా చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షులు లాలు మాట్లాడుతూ అందరూ ఐక్యతతో ఉండాలని పేర్కొన్నారు.పట్టణ అధ్యక్షులు కోకు శేఖర్ మాట్లాడుతూ మిత్రులకు శ్రేయోభిలాషులకు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా తన నియమకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. జెండా ఆవిష్కరణ అనంతరం జనగాం క్రాస్ రోడ్ లోని గాంధీనగర్ వద్ద గల స్నేహానిలయంలో మానసిక వికలాంగులు, అనాథలకు వారు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గుణగంటి సురేష్, ప్రధాన కార్యదర్శి కూకుంట్ల శంకర్, కోశాధికారి రాపర్తి మహేష్ గౌడ్, సీనియర్ ఫొటోగ్రాఫర్స్ హరినాథ చారి, కొచ్చర్ల రవి, సాయి రెడ్డి, దుర్గారావు, నజీర్ బాయ్, మాధురి నగేష్, ఆర్ఆర్ ల్యాబ్ శేఖర్, గాయత్రి స్టూడియో లక్ష్మీనారాయణ, బోసు , మిక్సింగ్ పాష, ఓంకార్ రెడ్డి, రాము, వెలుగు శీను, నాగార్జున, యశ్పాల్ రెడ్డి , శ్రీకాంత్,ప్రభు , గణేష్, ఏషాల శ్రీను , మధు, నరేష్, వీరబాబు, సురేష్, శంకర్ రెడ్డి, నసీం, ముజీద్, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

చెరువులు, కుంటల ఆక్రమణలను అరికట్టాలి

- సమావేశంలో మాట్లాడుతున్న శ్రీను

నవతెలంగాణ-హుజూర్ నగర్ టౌన్



రాష్ట్రంలో చెరువులు, కుంటల ఆక్రమణలను నిలువరించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని తెలంగాణ మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శీలం శ్రీను డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక అమరవీరుల భవనంలో జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చెరువులు, కుంటలలో చేపల పెంపకం ద్వారా లక్షలాదిమంది కార్మికులు జీవనం సాగిస్తున్నారన్నారు. అట్టి భూముల కబ్జాల వల్ల స్థలాలు తగ్గిపోయి చెరువుల విస్తీర్ణం పూర్తిగా కనుమరుగే పరిస్థితి దాపురించిం దన్నారు. చెరువులు ,కుంటలను కాపాడుకునేందుకు ఉన్నతాధికారులకు అనేకమార్లు ఫిర్యాదులు చేసిన ఫలితం లేని పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి చెరువుల హద్దులను గుర్తించి రక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, చింతకాయల మల్లయ్య, శ్రీను, సీతయ్య, నరసింహారావు, రాంబాబు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఉండ్రుగొండ ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-చివ్వెంల



శ్రావణపౌర్ణిమ, హయగ్రీవ జయంతిని పురస్కరించుకొని మండలంలోని ఉండ్రుగొండ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయములో హయగ్రీవ సమేత శ్రీ సుదర్శన సహిత లక్ష్మీనరసింహ హోమం అత్యంత వైభవముగా నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీమాన్ కృష్ణమాచార్యుల సహకారంతో శ్రీమాన్ కిరణ్ కుమారాచార్యులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా జరిపించారు. హోమంలో ఉభయ నల్లగొండ జిల్లా నుండే కాకుండ హైదరాబాదు ఇతర ప్రాంతాల్లోని భక్తులు పాల్గొని పూజలు చేశారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేశారు. దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు 250 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులపై చర్యలు తీసుకోవాలి

- కలెక్టరేట్ సిబ్బంది బయోమెట్రిక్‌లో హాజరు నమోదు చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



ప్రజావాణి దరఖాస్తులపై జిల్లా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లతతో కలసి పాల్గొని అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్యశ్రీ, క్లినికల్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని, బయోమెట్రిక్ అటెండన్స్ విధిగా సిబ్బంది అందరూ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ప్రతి రోజు సిబ్బంది అందరూ బయోమెట్రిక్ నందు ఫేస్ రికగ్నేషన్ ద్వారా హాజరు నమోదు చేసుకోవాలి అని, కార్యాలయంలో సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే అధికారులు పరిష్కరించాలని అన్నారు. రక్షాబంధన్ సందర్భంగా అధికారులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజావాణిలో భూ సమస్యలపై 5, డిఎంహెచ్వో-1, డిఏఓ -2, ఆర్ అండ్ బీ-01, ఇతర శాఖలు 4 మొత్తం 13 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా సంబంధిత దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సూపరిటెండెంట్స్ పద్మారావు, శ్రీలత కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులు జడ్పీ సీఈఓ అప్పారావు, స్త్రీ,శిశు సంక్షేమ అధికారి నరసింహారావు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రేడ్డి,డిసిఒ పద్మ , సిపిఒ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ ఫొటోగ్రాఫర్‌కు రెండు రాష్ట్రస్థాయి అవార్డులు



నవతెలంగాణ-సూర్యాపేట

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ సమాచారశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫొటోగ్రఫీ కాంపిటీషన్లో నమస్తే తెలంగాణ స్టాఫ్ ఫొటోగ్రాఫర్ పి. సైదిరెడ్డి రెండు రాష్ట్రస్థాయి అవార్డులు అందుకున్నాడు. సోమవారం హైదరాబాదులోని గ్రీన్ పార్క్ హోటల్లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మీడియా అకాడమీ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ హనుమంతరావుల చేతుల మీదుగా ఆయన అవార్డు, నగదు ప్రోత్సాహకాన్ని అందుకున్నారు. సమాచార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫొటోగ్రఫీ కాంపిటీషన్‌లో నాలుగవ కేటగిరిలో గృహజ్యోతి పథకానికి సంబంధించిన చిత్రానికి మొదటి అవార్డు రాగా, మొదటి కేటగిరీలో మహాలక్ష్మి పథకంపై తీసిన చిత్రానికి ప్రోత్సాహక బహుమతి అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహ జ్యోతి పథకానికి సంబంధించి జర్నలిస్టు సైదిరెడ్డి తీసిన చిత్రం ఉత్తమ చిత్రంగా మొదటి అవార్డు గెలుచుకోవడం అభినందనీయమన్నారు. అలాగే మరో పథకం మహాలక్ష్మి పథకం కు ఫొటో జర్నలిస్టు పి. సైదిరెడ్డి ప్రోత్సాహక బహుమతి అందుకోవడం గర్వనీయమన్నారు. ఈ సందర్భంగా సైదిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున రాష్ట్రస్థాయి రెండు అవార్డులు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

బాలసాహిత్యానికి పుష్పాల కృషి అభినందనీయం

- సాహితీవేత్త పెద్దిరెడ్డి గణేష్, కాంతారావులు, సాహితీ స్రవంతి రాష్ట్ర నాయకులు మోహనకృష్ణ
- ఘనంగా భారతవనం పుస్తకావిష్కరణ



నవతెలంగాణ-కోదాడరూరల్

బాలల సాహిత్యానికి ప్రముఖ సాహితీవేత్త పుష్పాల కృష్ణమూర్తి చేస్తున్న కృషి అభినందనీయమని సాహితీవేత్తలు పెద్దిరెడ్డి గణేష్, కాంతారావులు, సాహితీ స్రవంతి రాష్ట్ర నాయకులు మోహనకృష్ణ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఉద్యోగుల విశ్రాంత సంఘం కార్యాలయంలో ప్రముఖ బాల సాహితీవేత్త పుష్పాల సేకరించిన భారతవనం పిల్లల కథల పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. బాలసాహిత్యంతోనే సాహిత్యాభివృద్ధి జరుగుతుందన్నారు. పిల్లలు కథల పుస్తకాలు చదివి వీజ్ఞానవంతులు కావడంతో పాటు నైతిక విలువలను పెంపొందించు కుంటారన్నారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పిల్లలను కథల పుస్తకాలు చదవడానికి ప్రోత్సహించాలన్నారు. పుష్పాల సాహిత్యంపై ఇప్పటివరకు 18 పుస్తకాలను రచించాడని ఆయన సాహిత్యాభిరుచిని కొనియాడారు. కవులు రచయితలు కృషితోనే చరిత్ర వర్తమానం భవిష్యత్తు మూడు కాపాడబడుతున్నాయన్నారు. పుస్తకాన్ని చదవడంతోపాటు ఇతరులతో చదివించాలని కోరారు. అనంతరం పుస్తక రచయిత పుష్పాల కృష్ణమూర్తి మాట్లాడుతూ పిల్లల్లో సాహిత్య అభిరుచి పునాదుల కోసం పిల్లల కథలను ఇతివృత్తారంగా తీసుకుని రాస్తున్నానని అందులో భారతవనం ఒకటి అన్నారు ఒకటి అన్నారు. ఈ పుస్తకాన్ని బెల్లంకొండ రాజశేఖర్, ప్రశాంతి దంపతులకు అంకితం చేస్తున్నానన్నారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు. పుస్తకాన్ని అందరూ ఆదరించాలని ఆయన కోరారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అధ్యక్షతన జరిగిన పుస్తకావిష్కరణ కార్యక్రమం లో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ముత్యాలు, బంగారు నాగమణి, నవతెలంగాణ పత్రిక ఉమ్మడి నల్గొండ జిల్లా మేనేజర్ పుష్పాల మట్టయ్య, ఉయ్యాల నరసయ్య, పలువురు సాహితీవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

'సక్కుబాయమ్మ మృతి పార్టీకి తీరని లోటు'

నవతెలంగాణ-చిలుకూరు



కమ్యూనిస్టు పార్టీ యోధురాలు సక్కుబాయమ్మ(85) మృతి పార్టీకి తీరనిలోటని సీపీఐ రాష్ట్ర కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మాజీ స్వతంత్ర సమరయోధులు సీపీఐ మాజీ జిల్లా కార్యదర్శి దొడ్డ నారాయణరావు సతీమణి భౌతిక గాయానికి ఎర్ర కండువా కప్పి సంతాపం తెలిపిన సందర్భంగా ఆయన మాట్లాడారు. దొడ్డ నారాయణరావు క్రియాశీల కమ్యూనిస్టు రాజకీయాలలో ఉధృతంగా సాగుతున్న స్వతంత్ర సమరంలో వెనక ఉండి నారాయణరావుకి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించారన్నారు. కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలకు పార్టీకి వెనక ఉండి ఎన్నో పర్యాయాలు పాటు పడ్డారన్నారు. అటువంటి వ్యక్తి లేకపోవడం కార్యకర్తలకు పార్టీకి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు నంద్యాల రామిరెడ్డి ఎస్. కె సాహెబలి చిలువేరు ఆంజనేయులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-మద్దిరాల



ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా సోమవారం మద్దిరాల మండల ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాగిరి మల్లేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రపంచంలో మొదటి కెమెరాను కనుగొన్న ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగ్ రే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఫొటోగ్రాఫర్లు ఒకరికి ఒకరు అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ ఫొటోగ్రాఫర్లు మాట్లాడుతూ ప్రభుత్వం ఫొటోగ్రాఫర్లను కళాకారులుగా గుర్తించి ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాచమల్ల సంతోష్, కోశాధికారి తాళ్లపల్లి నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆకుల నరేష్, గౌరవ అధ్యక్షులు చిలువేరు వెంకన్న, జంపాల అశోక్, రాంపాక రామలింగం, చిలువేరి చంద్రయ్య, తాళ్లపల్లి శివకృష్ణ, సభ్యులు ప్రభాకర్, రామలింగయ్య, లోకేష్, బోలాగని యాకస్వామి సంపత్. తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
మంగళవారం | ఆగస్టు 20, 2024 | www.navatelangana.com

ఆలేరులో భారీ వర్షం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణం,మండలంలోని పలు గ్రామాలలో సోమవారం ఒక గంటపాటు భారీ వర్షం కురిసింది.పట్టణంలోని రోడ్లను జలమయమయ్యాయి. ఆలేరు పట్టణం లో జరిగిన రాఖీ పౌర్ణమి వేడుకలకు హాజరైన బంధుమిత్రులు, మహిళలు వర్షం కారణంగా తిరుగు ప్రయాణంలో తడిసి ముద్దయ్యారు. పట్టణంలోని పదో వార్డు శాంతినగర్, సిల్క్ నగర్, పలు కాలనీలలో బస్టాండ్ ముందు మెయిన్ రోడ్డు మహాలక్ష్మి వైన్స్‌ముందు,మాల్లంగా వైన్స్ ముందు వర్షం నీరుతో రోడ్డంతా జలమయమైంది. పదోవార్డులో మోకాళ్ల వరకు నీళ్లు వచ్చాయి. మండలంలోని కొలనుపాక గ్రామంలో మెయిన్‌రోడ్డుపై వర్షపు నీళ్లు నిలిచాయి. అధికారులు ప్రజాప్రతినిధులు ముందస్తు చర్యలు తీసుకోవాలని మండల, పట్టణ ప్రజలు కోరుతున్నారు.

మంత్రికి, ఎమ్మెల్యేలకు రాఖీ కట్టిన పోతంశెట్టి మంజుల

నవతెలంగాణ-భువనగిరి

రక్షాబంధన్ సందర్భంగా రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి, మును గోడు ఎమ్మెల్యే కోమట "రెడ్డి రాజగోపాల్‌రెడ్డి కి భువనగిరి మున్సిపల్ మాజీ ఫ్లోర్‌లీడర్ పోతంశెట్టి మంజుల సోమ వారం హైదరాబాదులోని వారి ఇంటి దగ్గరికి వెళ్లారు. రాఖీ కట్టి వారికి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.



చరిత్రను సజీవంగా నిలిపేది ఫొటో మాత్రమే

- శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ హనుమంతు కె.జెండగే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

గర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా నిలిపేది ఫొటో మాత్రమేనని కలెక్టర్ హనుమంతు కె.జెండగే అన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని తెలంగాణ ఫొటో జర్నలిస్ట్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం కలెక్టర్ హనుమంతు కె జెండగే కేక్ కట్ చేసి ఫొటో జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాల గర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా నిలిపేది ఫొటో మాత్రమేనన్నారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సభ్యులు,టీపీజేఏ జిల్లా అధ్యక్షులు గంధమల్ల రాజు, ఉపాధ్యక్షులు కృపా నగర ఫణిదర్, గుజ్జ నరేష్, ప్రధాన కార్యదర్శి కోల్లోజు శివకుమార్,కోశాధి కారి మోగిలిపాక కనుక రాజు, సహాయ కార్యదర్శి ఎం డి జాకీర్ ప్రచార కార్యదర్శి కర్రె గణేష్, సభ్యులు దేశ్‌పాండ్‌నర్సింహ, కృపా నగరం అభిలాష పాల్గొన్నారు.





ప్రభుత్వాస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-రామన్నపేట

మండలకేంద్రంలోని రామన్నపేట ప్రభుత్వాస్పత్రిని అదనపు కలెక్టర్ కే.గంగాధర్ సోమవారం ఆకస్మికంగా సందర్శించి, రికార్డులను తనిఖీ చేశారు.ఆసపత్రిలోని అన్ని వార్డులను పరిశీలించి రోగులకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఈనెల 6న మృతి చెందిన కొల్లు మానస సంఘటనపై వైద్యులు, వైద్య సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యులకు కొన్ని సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న, వైద్యులు ఈశ్వర్, నాగేశ్వరరావు, వరుణ్‌రెడ్డి, లింగాయాదవ్, మాధవచారి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

లైంగికదాడిచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-రాజపేట

కోల్‌కత్తా నగరంలో ఆర్జిగర్ ప్రభుత్వాస్పత్రి, మెడికల్ కాలేజీలో పనిచేస్తున్న జూనియర్ డాక్టర్‌ను అమానుషంగా అత్యాచారం చేసి చంపేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ప్రజా పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెంట రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం రాజపేటలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.

నేషనల్ ఆల్‌స్టైల్ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

4వ నేషనల్ ఆల్ స్టైల్స్ కరాటే, కుంగ్‌ఫూ,త్వైకాండో ఛాంపియన్ షిప్ రాష్ట్రస్థాయి పోటీలలో ఆలేరు పట్టణానికి చెందిన 9 మంది విద్యార్థులు విజేతలుగా నిలిచారు. భువనగిరి పట్టణంలో రాష్ట్రస్థాయిలో జరిగిన పోటీలలో 4 రాష్ట్రాల నుండి సుమారు 2000 మంది విద్యార్థిని విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన వారిలో ఆరుగురు గోల్డ్ మెడల్ సాధించారు. బి.భావన, జి.తేజపాల్‌రెడ్డి, ఎం.మనోజ్ కుమార్, ఎండి.సమీర్, రహమాన్, కె.ఆదిత్య చరణ్, మోక్షిత్ రెడ్డి, ఆరుగురు విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించారు.సిల్వర్ మెడల్ సాధించిన వారిలో కె.నితిన్య, వై .మేఘనాథ్‌రెడ్డి , బ్రోనజ్ మెడల్ ఎం.హరిత శ్రీ ఉన్నారు.విజేతలను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అత్యాచారాలను అరికట్టేందుకు కరాటే నేర్చుకోవడం మనకు చాలా అవసరమన్నారు. వీరికి శిక్షణ ఇస్తున్న మాస్టర్ దర్శనం క్రాంతిని అభినందించారు.



రాజ్యసభ సభ్యులుగా ఎంపికైన సింగ్వీకి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే బీర్ల

నవతెలంగాణ-ఆలేరుటౌన్

తెలంగాణ రాష్ట్రం నుండి రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్ మనుసింగ్విని ఎంపిక చేసిన సందర్భంగా ఆదివారం రాత్రి జరిగిన కాంగ్రెస్ శాసన సభ పక్ష సమావేశంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సింగ్వి అభ్యర్థిత్వాన్ని ఆమోదించిన కాంగ్రెస్ అధిష్టానానికి, తోటి శాసనసభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ సింగ్వికి కి, సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పుష్పగుచ్ఛం అందించి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రయోజనాలను కాపాడడంలో,విభజన సమస్యల పరిష్కారంలో,ఇటు రాజ్యసభలోను, అటు న్యాయస్థానాలలోను సింగ్వీ తన సేవలు అందిస్తారన్న విశ్వాసం తనకు ఉందన్నారు.



మృతురాలు మల్లమ్మకు ఘననివాళి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండలం శారాజీపేట్ గ్రామంలో గండికోట మల్లమ్మ సోమవారం అనారోగ్యంతో మృతి చెందగా, మల్లమ్మ మృతదేహనికి కాంగ్రెస్ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు ఎంఎ ఎజాస్ , మండల అధ్యక్షులు కోర్రోజు వెంకటేశ్వరరాజ్,గ్రామ శాఖ అధ్యక్షులు కంతినాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలి

- అదనపు కలెక్టర్ గంగాధర్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ప్రజావాణి ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కె.గంగాధర్ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి నాలుగు ఫిర్యాదులు స్వీకరించారు.వాటిలో మూడు రెవెన్యూ శాఖకు, ఒకటి వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించినవి ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన్‌ప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ పార్థసింహారెడ్డి పాల్గొన్నారు.

మద్దెలమ్మ తల్లి బోనాల పండుగలో ఎమ్మెల్యే వీరేశం

- చీరను నేసుకుంటూ వెళ్లి అమ్మవారికి సమర్పించిన నేతన్నలు

నవతెలంగాణ-రామన్నపేట

రాఖీ పౌర్ణమి పండుగను మండల వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు.అక్కాచెల్లెలు అన్నదమ్ముళ్లకు రాఖీ కట్టి స్వీట్



తినిపించి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వాదం తీసుకున్నారు. మండలంలోని వెల్లంకి, సిరిపురం గ్రామాలలో నేతవృత్తిదారులు, కార్మికులు మద్దెలమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించడంతో పాటు ట్రాక్టర్‌పై మగ్గం పెట్టుకొని చీరను నేర్చుకుంటూ అమ్మవారికి సమర్పించారు.మండలంలోని వెల్లంకి గ్రామంలో ఎమ్మెల్యే వేముల వీరేశం మద్దెలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం రథోత్సవంలో పాల్గొన్నారు. వెల్లంకి గ్రామంలో శ్రీ భావనఋషి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సిరిపురం గ్రామంలో శివభక్త మార్కండేయ దేవస్థానం గ్రామ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో, రామన్నపేట పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గాయత్రి మంత్రాన్ని చదువుతూ నూతన జంజాలు వేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, పున్న జగన్మోహన్, వివిధ గ్రామాల పద్మశాలి సంఘం అధ్యక్షులు రచ్చ యాదగిరి, కొంగరి జానయ్య,ఐయిటిపాముల పెద్దలు,గౌరవఅధ్యక్షులు అప్పం రామేశ్వరం, అధ్యక్షులు జెల్లశ్రీనివాస్, నాయకులు, పున్న రమేశ్, పున్న నర్సింహ, గంజి నర్సింహ, రాపోలు రమేశ్, అప్పం సత్యనారాయణ, ఐటిపాముల రంగయ్య, ఎడ్ల సురేందర్‌రెడ్డి, కొంగర సత్యనారాయణ, గంజి రామకృష్ణ, భారత మృత్యుంజయ, పున్న శ్రవణ్‌కుమార్,అప్పం శ్రీనివాస్, గౌరవ సలహాదారులు మిర్యాల భాస్కర్, పున్న వెంకటేశం పాల్గొన్నారు.



సంతోషిమాత ఆలయంలో ఎమ్మెల్యే దంపతుల ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలకేంద్రంలో సోమవారం సంతోషినగర్‌లో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, అనిత కుటుంబసమేతంగా హాజరై గోత్రనామాలతో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదాటి రామన్నశర్మ ఎమ్మెల్యే కుటుంబసభ్యులకు కుంకుమార్చన, పూజాకార్యక్రమాలు చేసి సంతోషిమాత అమ్మవారి కృప మీ మీద ఎప్పుడూ ఉండాలని దీవించారు.అనంతరం మహిళా కాంగ్రెస్ నాయకులు రాఖీ పండుగ సందర్భంగా రాఖీలు కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సీహెచ్.సునీత, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎంఏ.ఎజాజ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కే.వెంకటేశ్వరరాజు, కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ, అనిత,లక్ష్మీ, నిర్మ, వెంకటస్వామి, కూళ్ల నరసింహులు, ఊట్కూరి సురేష్‌గౌడ్, మల్లెల శ్రీకాంత్, సతీష్, అనిల్, భాస్కర్, జాంగిర్, ఆంజనేయులు, నరేందర్, ఎండి బాబా తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన రంగయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యను సోమవారం ఆలేరు పట్టణానికి చెందిన పోరెడ్డి రంగయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. తన సాహిత్యాన్నికి సంబంధించిన పుస్త కాలను ఈ సందర్భంగా అందజేశారు. (1992-93 సంవత్సరంలో ఆలేరులోని ఎస్‌వైఎల్‌ఎంఎస్ ప్రయివేట్ జూనియర్ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేసిన కాలంలో ఐలయ్య పూర్వ విద్యార్థి) అని పేర్కొన్నారు.



మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-మోటకొండూర్

మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ విమర్శించారు.సోమవారం మండలకేంద్రంలో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం, మండల కార్యవర్గ సభ్యులు ఆలేటి బాలరాజు, పల్లె వెంకన్న, బోళ్ల శ్రీనివాస్, బీరకాయల మల్లేశ్, సుధగాని వెంకన్న జీవకలపల్లిపాండు, బోలగాని అశోక్, పి.శ్రీను, రేగు పాండు, బీరకాయ నరసింహులు, సిద్దుల కుమారస్వామి, ఎండి గుంశీ, బీరకాయ పోచయ్య, గట్టికొప్పుల శ్రీధర్, ఎండి అజీ మస్తాన్, దామరి నర్సింహ, బీరకాయల పరుశరాములు, ధనంజయ్య, నరసింహ, యాదయ్య,బుచ్చయ్య రాజయ్య, పోశయ్య తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరులో..

ఆలేరు మండలంలోని పలు గ్రామాలు, పట్టణంలో రాఖీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, మాజీ ఎమ్మెల్యేలు మోత్కుపల్లి నరసింహులు, బూడిద భిక్షమయ్యగౌడ్, డాక్టర్ నగేష్,గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు నియోజకవర్గ ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణ, మండలంలోని పలు గ్రామాలలో పండుగ సందర్భంగా కోలాహలంగా మారింది. బస్సులలో ప్రయాణికులు కిక్కిరిసి ఉండడంతో తీవ్ర ఇబ్బంది గురయ్యారు. పట్టణంలోని హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారి వాహనాలతో రద్దీగా మారింది. బస్సులు సకాలంలో దొరకక మహిళ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

చౌటుప్పల్ : చౌటుప్పల్‌తో పాటు చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి, లింగోజిగూడెం, లక్కారం, తాళ్లసింగారం, లింగారెడ్డిగూడెం గ్రామాల్లో సోమవారం రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అక్కలు, చెల్లెళ్లు అన్నలు, తమ్ముళ్లకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. దేవాలయాల వద్ద ఉదయం నుండే పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



చౌటుప్పల్‌లో..



బడుగు,బలహీన వర్గాలను అవమానిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

బడుగు, బలహీన వర్గాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అవమానిస్తున్నారని, అందుకు నిదర్శనం, సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలలో పాల్గొనక పోవడమేనని మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ ఆరోపించారు.సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు.సర్దార్ సర్వాయి పాపన్న ఉత్సవాల్లో పాల్గొంటానని ,షెడ్యూల్లో సమయం ఇచ్చి బడుగులను వదిలిపెట్టి క్షత్రియుల సభకు వెళ్లడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఒక మహనీయునికి కనీసం ఒక దండ వేయని సీఎం బలహీనవర్గాలకు క్షమాపణ చెప్పాలని చెప్పారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్నకు ట్యాంక్‌బండుపై విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు స్థలం,రూ. 3కోట్లు కేటాయించారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆఊసే లేదన్నారు.కాంగ్రెస్ మేనిఫెస్టోలో జనగామ జిల్లాను పాపన్నజిల్లాగా మారుస్తామని చెప్పారని, అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అనారోగ్య సమస్యలతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి



అనారోగ్య సమస్యతో వ్యక్తి మృతి చెందిన సంఘటన పోచంపల్లి మండలం శివారెడ్డి గూడెం గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై భాస్కర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పోచంపల్లి మండలం శివారెడ్డిగూడెం గ్రామానికి చెందిన వారాల వెంకటరెడ్డి (55) రైతు పొలం పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. కొంతకాలం నుండి అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆదివారం ఆరోగ్య పరీక్షల నిర్వహించుకున్న నేపథ్యంలో షుగర్ వ్యాధి విపరీతంగా పెరిగిందన్న భయం నేపథ్యంలో మానసికంగా కలత చెంది సోమవారం ఉదయం 5 గంటలకు నిద్ర లేచి పొలం వద్దకు వెళ్లి గులకల మందు కలుపుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.పక్క పొలానికి చెందిన వెంకటరెడ్డి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు.కుటుంబసభ్యులు వచ్చి చూసే సరికి మృతి చెంది ఉన్నాడు.విషయం తెలుసుకున్న పోలీసులు పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని భువనగిరి ఏరియాస్పత్రికి తరలించారు.మృతునికి భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు.పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వవిప్ అయిలయ్యకు రాఖీ కట్టిన మంత్రి సీతక్క

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సోమవారం రాఖీ కట్టారు.రాఖీ పండు గను పురస్కరించుకుని సోమవారం అసెంబ్లీలో రాఖీ పండుగ వేడుకలలో భాగంగా మంత్రి సీతక్క రాఖీ కట్టడం చాలా సంతోషంగా ఉందని ప్రభుత్వ విప్ తెలిపారు.



యాదాద్రి భువనగిరి జిల్లాలో వర్షం

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలోని పలు మండలాలలో సోమవారం మధ్యాహ్నం నుండి తేలికపాటి వర్షం కురిసింది. భారత వాతావరణ శాఖ రెండు రోజుల పాటు వర్షం కురిసే అవకాశం ఉందని ప్రకటించింది.భూములు, మెరుపులు, గాలిదుమారంతో వర్షం కురిసింది.నాలుగు రోజులుగా మధ్యాహ్నం పూట వేసవి కాలము ఎండలతో ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరయ్యారు.వర్షం కురియడంతో వాతావరణం పూర్తిగా చల్లబడింది.తేలిక పాటు వర్షానికి భువనగిరి రోడ్లు జలమయమయ్యాయి.

జంజాల గాయత్రిమాత యజ్ఞం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో శ్రావణ పౌర్ణమి పురస్కరించుకొని జంజాల శ్రీ గాయత్రిమాత యజ్ఞం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సామూహికంగా నిర్వహించారు.అనంతరం సభ్యులు జంజాలు ధరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు పాశికంటి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ చింతకింది మురళి, జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు,మున్సిపల్ కౌన్సిలర్ భేతి రాములు, జిల్లా పద్మశాలి సంఘం ప్రధానకార్యదర్శి బింగి నరసింహులు, జిల్లా పద్మశాలి సంఘం ప్రచారకార్యదర్శి గుజ అశోక్, చింతకింది సిద్దులు, రేగోటి వెంకటేష్, గిరి, ఆంజనేయులు, వెంకటేష్, ప్రకాష్, రాములు పాల్గొన్నారు.



అనిల్‌కుమార్‌రెడ్డికి రాఖీ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సీతక్క

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

అసెంబ్లీలో రాఖీ పండుగ సందర్భంగా భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్‌రెడ్డికి అసెంబ్లీలో మంత్రి సీతక్క రాఖీకట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే కూడా మంత్రికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్‌కేంద్రంలో సోమవారం చౌటుప్పల్ మండల ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 185వ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్నిఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణకేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీచేశారు. అనంతరం అసోసియేషన్ మండల అధ్యక్షులు తొర్పునూరి సాయిలుగౌడ్ మాట్లాడుతూ ఫొటో అనేది మనకు ఎల్లప్పుడూ కళ్లకు గుర్తుండిపోయే తీపి జ్ఞాపకమన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు విశ్వనాథ చంద్రశేఖర్, కందగట్ల కృష్ణ, మెట్టు రామచంద్రారెడ్డి, రోషనగారి రాఘవేంద్రగౌడ్, పగడాల శంకర్, సుధీర్ పాల్గొన్నారు.

రాసమల్ల ఫిషరీస్ యూనిట్‌ను ప్రారంభించిన వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్



